ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ | fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-11-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 290 పేజీలు: 8+4 వెల: 6.50

సచివాలయంలో బాహుబలి గేట్లు తొలగింపు 3
హైపర్ సోనిక్ క్షిపణి పరీక్ష సక్సెస్ 5




## మోడీకి 'ఆర్డర్ ఆఫ్‌ది నైజర్'

### ప్రధానికి నైజీరియా అత్యున్నత పురస్కారం అందజేసిన అధ్యక్షుడు

**అబూజా, నవంబరు17:** ప్రధాని నరేంద్రమోడీకి పశ్చిమాఫ్రికా దేశంనైజీరియా తమ దేశఅత్యున్నత పురస్కారాన్ని ప్రకటించింది. ది ఆర్డర్ ఆఫ్‌ది నైజర్‌పేరిట ఉన్న ఈ అత్యున్నత పురస్కారం ఆయనకు ప్రధానంచేసింది. 1969లో క్వీన్ ఎలిజబెత్‌కు నైజీరియా ప్రభుత్వం ఈ పురస్కారం ప్రధానంచేసింది. ఆ తర్వాత ఈ గౌరవం అందుకున్న విదేశీ ప్రముఖుడిగా భారత ప్రధాని నరేంద్రమోడీకి స్థానం దక్కింది. విదేశాల్లో మోడీకి ఉన్న అత్యున్నత అంతర్జాతీయ అవార్డుల్లో 17వ పురస్కారంగా భారత విదేశాంగ వెల్లడించింది. >>2



## 'మిస్‌యూనివర్స్'గా డెన్మార్క్ సుందరి

### మొదటి, రెండో రన్నరప్‌లుగా నైజీరియా, మెక్సికో యువతులు

**కొపెన్‌హ్యాగెన్, నవంబరు 17:** ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన అందాల సుందరి పోటీల్లో మిస్ యూనివర్స్‌కు ఎంతోప్రాధాన్యత ఉంది. తాజాగా జరిగిన ఈపోటీల్లో డెన్మార్క్‌కు చెందిన విక్టోరియా కెజార్ హెల్విగ్ గెలిచారు. మిస్ యూనివర్స్ 2024 కిరీటం అందుకున్నారు. మెక్సికో వేదికగా ఈపోటీలు జరిగాయి. 125 మంది పోటీపడగా 21 ఏళ్ల వక్టిరియా కెజార్ విజయం సాధించారు. నైజీరియాకు చెందిన చిడిమ్మ అడెట్షినా,మెక్సికోకు చెందిన మరియా ఫెర్నాండా బెల్ట్రాన్ >>2

# ఇక 'ఇవి'ల జోరు

### నేటి నుంచి కొత్త విద్యుత్ వాహన విధానం

### ద్విచక్ర వాహనాలు, ఆటో, రవాణా బస్సులకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు

### హైదరాబాద్‌లో ఇక అన్నీ విద్యుత్ బస్సులే

### ఢిల్లీ తరహాలో కాలుష్యం పెరగకుండా చర్యలు

### రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



ఆదివారం మీడియాతో మంత్రి పొన్నం

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణలో సోమవారం నుంచి కొత్త ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ అమలులోకి రానుంది. రాష్ట్రంలో ఇకపై కొనుగోలు చేసే అన్ని రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు ఫీజు నుంచి వంద శాతం మినహాయింపు లభిస్తుంది. ఈమేరకు ఆదివారం తెలంగాణ సచివాలయంని ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివరాలను వెల్లడించారు. జీవో 41 ద్వారా తీసుకువచ్చిన ఈ కొత్త పాలసీ 2026 డిసెంబర్ 31 వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ఈ పాలసీ ద్వారా ఎలక్ట్రిక్ టూ వీలర్స్, ఆటో, ట్రాన్స్‌పోర్ట్ బస్సులకు వందశాతం రిజిస్ట్రేషన్ ఫీజు నుంచి మినహాయింపు ఉంటుందని చెప్పారు. దీని ద్వారా వినియోగదారులకు ఏడాదికి రూ.లక్ష దాకా ఆదా అవుతుందన్నారు.ఢిల్లీమాదిరిగా హైదరాబాద్ నగరం కాలుష్యం బారిన పడకూడదన్న ఉద్దేశ్యంతోనే ఈకొత్త ఈవీ పాలసీ ప్రవేశపెడుతున్నామని వివరించారు. కాలుష్య రహిత ఎలక్ట్రిక్ వెహికిల్స్‌ను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రస్తుతంహైదరాబాద్‌లో ఉన్న మూడు వేల బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్‌బస్సులు తేవాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారనీ, త్వరలోనే సిటీలో మొత్తం ఈవీ ఆర్టీసీ బస్సులు నడుస్తాయని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్యకు అనుగుణంగా చార్జింగ్ స్టేషన్లు ఉంటాయనీ, వాహనాల తయారీ కంపెనీలు చొరవ తీసుకుని చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 వేల ఎలక్ట్రిక్ వాహనాల రిజిస్ట్రేషన్ అయ్యాయనీ, ఇప్పటి వరకు రోజుకు ప్రతీ వంద వాహనాలలో 5 ఎలక్ట్రిక్ వాహనాలు వస్తున్నాయన్నారు. రోడ్ సేఫ్టీపై గురవారెడ్డి సంస్థ లైసెన్స్ ఇచ్చే ముందే అవగాహన కల్పించాలని నిర్ణయం తీసుకుందనీ, యునిసెఫ్ ద్వారా స్కూల్‌లలో రోడ్డు అవేర్నెస్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈవీ వెహికిల్స్‌కు గతంలో 5 వేల వాహనాలకు మాత్రమే టాక్స్ మినహాయింపు ఇచ్చేవారనీ, రేపటి నుంచి ఎలక్ట్రిక్ వాహనాలు అన్ లిమిటెడ్‌గా తీసుకోవచ్చని స్పష్టం చేశారు. వచ్చే10 రోజుల్లో రవాణా శాఖ జీహెచ్ఎంసి, హెచ్ఎండిఏ హైదరాబాద్ పోలీసులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.రవాణా శాఖ ప్రమోషన్లకు వ్యతిరేకం కాదనీ, అర్హులైన అందరికీ ప్రమోషన్ల >>2

# వారు విద్రోహులే

## షిండే, అజిత్, అశోక్ చవాన్ గుజరాత్ గులాంలు

### అబద్ధాల పోటీలో మోడీయే నం-1


### తెలంగాణలో 50 రోజుల్లోనే రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేశాం

### మహారాష్ట్రలో కాంగ్రెస్ గెలిస్తే రూ. 3 లక్షల దాకా రుణమాఫీ: సిఎం రేవంత్



నాందేడ్‌లో ఆదివారం ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి ఉత్తమ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు17:** చత్రపతి శివాజీ, జ్యోతి బాపులే,బిఆర్ అంబేద్కర్,బాలా సాహెబ్,శరద్ పవార్ వంటి యోధులు పుట్టిన మహారాష్ట్ర నేలలో ఇప్పుడు ఎక్‌నాథ్ షిండే, అజిత్ పవార్, అశోక్ చవాన్ వంటి విద్రోహులు తయారయ్యారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వారు గుజరాత్ గులాంలుగా మారారని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా నయాగామ్,భోకర్ నాందేడ్ ప్రచార సభల్లో ఆయన ఆదివారం ప్రసంగించారు. అనంతరం సోలాపూర్‌లో మీడియాతో మాట్లాడారు. అబద్దాల పోటీలు పెడితే దేశంలో నెంబర్‌వన్‌గా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నిలుస్తారని సిఎం విమర్శించారు. ఆటో డ్రైవర్‌గా ఉన్న ఏక్‌నాథ్ షిండేను మంత్రి వరకు బాలా సాహెబ్ కుటుంబం తీసుకువచ్చిందని, సొంత కుమార్తెను కాదని అజిత్ పవార్‌ను శరద్ పవార్ డిప్యూటీ సిఎంను చేశారని ,అశోక్ చవాన్ ఆయన తండ్రి శంకర్‌రావు చౌహాన్‌ను కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం ముఖ్యమంత్రులుగా చేసిందని సిఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. ఆ ముగ్గురు విగ్రోహులుగా మారి వీరుల నేలను అవమానాల పాలు చేశారని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణలో తమ ప్రభుత్వం 50 రోజుల్లోనే రూ.18వేల కోట్లను రైతుల రుణమాఫీకి వారిఖాతాల్లో వేసిందని తెలిపారు. >>2



## గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతం

### ఆలస్యం కావడంతో పలుచోట్ల వెనుదిరిగిన విద్యార్థులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు17:** రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్-3 పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఆదివారం రెండు పేపర్లు, సోమవారం ఒక పేపర్‌కు పరీక్ష జరగనుంది. ఉదయం 10 గంటల నుంచి12 గంటల 30నిమిషాల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల 30 నిమిషాల వరకు పేపర్2కు పరీక్ష జరిగింది. ఎగ్జామ్ రెండు విడతలుగా నిర్వహించనుండగా,ఉదయం 8గంటల 30నిమిషాల నుంచి 9 గంటల 30 నిమిషాల వరకు అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. పరీక్ష కేంద్రాలకు ఆలస్యంగా వచ్చిన పలువురు అభ్యర్థులను >>2



## మణిపూర్ సంక్షోభం: బీరేన్‌సింగ్ సర్కారుకు ఎన్పీపీ మద్దతు ఉపసంహరణ

**ఇంపాల్, నవంబరు 17:** మణిపూర్‌లో శాంతిభద్రతలను అదుపుచేయడంలో బీరేన్‌సింగ్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని, అందువల్ల తాము మద్దతును ఉపసంహరించుకుంటున్నట్లు మేఘాలయ సీఎం కోన్రాడ్ సంగ్మా ఆధ్వర్యంలోనిఎన్పీపీ ప్రకటించింది. ఆదివారం బిజెపి ఆధ్వర్యంలోని ప్రభుత్వానికి ఈమేరకు సమాచారం అందించింది. అలాగే బిజెపి అధ్యక్షుడు జెపినడ్డాకురాసిన లేఖలో ఎన్పీపీ చీఫ్‌మేఘాలయ సీఎం సంగ్మా తన వాదనలు వినిపించారు. మణిపూర్ సంక్షోభాన్ని పరిష్కరించి సాధారణ స్థాయికి తీసుకురావడంలో >>2

# ఆ '9' కోసం ఉరుకులు

### ఖాళీ కాబోతున్న ఎమ్మెల్సీ సీట్ల కోసం నేతల పరుగులు

### ఒకటి లేదా రెండు బిఆర్ఎస్ మిగిలినవి కాంగ్రెస్ ఖాతాలోకి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి , హైదరాబాద్,నవంబరు17:** తెలంగాణ శాసన మండలిలో.. వచ్చే ఏడాది మార్చి నుంచి మే వరకు దాదాపు 9 స్థానాలు ఖాళీ కాబోతున్నాయ్. ఇందులో మెజారిటీ స్థానాలను అధికార కాంగ్రెస్ కైవసం చేసుకోనుంది. దీంతో కాంగ్రెస్ పార్టీలో నేతలంతా ఎవరి ప్రయత్నాలు వారు మొదలుపెట్టారు. పార్టీ పదవి అయినా.. ప్రభుత్వంలో పదవులు అయినా.. కాంగ్రెస్‌లో పోస్టుల కోసం చేసే నేతల మధ్య పోటీ అంతా ఇంతా కాదు. ఖాళీ కాబోతున్న ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు టీచర్స్ కోటాలో.. ఒకటి గ్రాడ్యుయేట్ కోటాలో.. మరొకటి హైదరాబాద్ లోకల్ బాడీలో ఖాళీ అవుతుంది. మిగతా ఐదు స్థానాలు ఎమ్మెల్యే కోటాలో ఖాళీ కాబోతున్నాయ్. టీచర్స్ కోటాలోని రెండు స్థానాలను పక్కన పెడితే.. మిగతావన్నీ పొలిటికల్‌గా పోటీ చేయాల్సిందే. మిగతా ఏడు సీట్ల కోసం కాంగ్రెస్‌లో ఇప్పుడు రసవత్తరమైన పోటీ కనిపిస్తోంది.

ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ సీట్ల కోసం భారీ పోటీ ఉన్నట్లు సమాచారం. పొత్తుల కారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న నేతలతో పాటు.. మరికొందరికి హామీలు ఇచ్చింది పార్టీ అధిష్టానం. దీంతో ఈసారి అవకాశం ఎవరికి దక్కుతుందా అనే ఆసక్తి కనిపిస్తోంది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ కోటాలో ఎమ్మెల్సీగా జీవన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వచ్చే మార్చిలో ఈ స్థానం ఖాళీ అవుతోంది. ఐతే ఈ కోటాలో ఎమ్మెల్సీ పోటీకి తాను దూరంగా ఉంటానని జీవన్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించగా.. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డితో పాటు, కరీంనగర్ నుంచి ఎంపీగా పోటీ చేసిన వెలిచాల రాజేందర్ రావు ఈ సీటు కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. వీరిలో ఎవరికి చాన్స్ దక్కుతుందన్నది ఆసక్తి రేపుతోంది.

ఎమ్మెల్యే కోటాలో ఐదు స్థానాలు ఖాళీ కాబోతున్నాయ్. వీటిలో ఒక స్థానాన్ని మిత్రపక్షం సీపీఐకి కేటాయించాల్సి ఉంది. ఇక ఎమ్మెల్యేల సంఖ్యాబలంతో.. ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు ఒక సీటు దక్కబోతోంది. మిగిలిన మూడు స్థానాల కోసం భారీ పోటీ కనిపిస్తోంది. ఇందులో ఒక సీటు అద్దంకి దయాకర్‌కు ఫిక్స్ అయిందని ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీతో పాటు గతంలో ఓసారి ఎమ్మెల్సీ స్థానం అద్దంకికి మిస్ అయింది. దీంతో ఈ దఫా.. కచ్చితంగా అద్దంకిని మండలికి పంపించడం ఖాయమని అంటున్నారు. ఇక మిగిలినవి రెండు స్థానాలు. వీటి కోసం ఆరుగురు నేతలు తీవ్రంగా పోటీ పడుతున్నారు. ఎమ్మెల్సీగా మాజీ కానున్న జీవన్‌రెడ్డి... ఓ స్థానం కోసం భారీ ప్రయత్నాలు చేస్తున్నారు. జగిత్యాల సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్.. బీఆర్ఎస్ వదిలి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో సీనియర్ నేతగా తనకు ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ అధిష్టానానికి జీవన్ రెడ్డి విన్నపాలు పెట్టుకుంటున్నారు. ఇక మెదక్ నుంచి ఎంపీగా పోటీ చేసిన నీలం మధుతో >>2

50శాతం పూర్తయిన ఇంటింటి సర్వే 6

## 'రియల్' వ్యాపారానికే మూసీపై రేవంత్ కన్ను

### ముందు కాలుష్య జలాలు నదిలో కలవకుండా చూడాలి

### ఇళ్లు కూల్చకుండా ప్రక్షాళన చేయండి: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



ఆదివారం హైదరాబాద్‌లో మూసీ పరీవాహక ప్రాంతంలో బాధితులను ఓదార్చుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 17 ప్రభాతవార్త:** ఒట్టేసి చెబుతున్నా.. తులసీరాంనగర్‌లో దుర్గంధం, వాసన రావడం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. మూసీ పక్కన ఇళ్లు కూల్చివేస్తారనే భయంతో ఒక్క తులసీరాంనగర్ లో గుండెపోటుతో 9 నుంచి 10 మంది చనిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుకున్నట్లు మూసీ ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటే వేలాది ఇండ్లు కూల్చేయాల్సి వస్తుందన్నారు. డ్రైనేజీ నీళ్లు..మూసీలో వెళ్తుంది. సీఎం ముందుగా చేయాల్సిన పని కాలుష్య జలాలు మూసీలో కలవకుండా చేయాలన్నారు. డ్రైనేజీ సంగతి తేల్చకుండా ఇల్లు కూల్చడం ద్వారా ప్రాజెక్టు ఎలా చేపడతారు ? అని ప్రశ్నించారు. మూసీ ఎప్పుడు పూర్తి అవుతుంది? కృష్ణా నీళ్ళు తెస్తారా? గోదావరి నీళ్ళు తెస్తారా ? అని మండి పడ్డారు.ఆదివారం ఉదయం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మూసీ నిద్ర ముగిసింది. మూసి పరివాహక ప్రాంతంలోని తులసీరాంనగర్ బస్తీలో శంకరమ్మ ఇంట్లో రాత్రి బసచేశాడు. స్థానిక నేతలతో కలిసి అక్కడే నిద్రించిన కేంద్రమంత్రి ఆదివారం ఉదయం నిద్ర లేచి మార్నింగ్ ఆక్టివిటీస్ కంప్లీట్ చేసుకున్న అనంతరం స్థానిక ప్రజలతో ముచ్చటించారు. మీకు అండగా బిజెపి ఉంటుంది, ఎన్ని బుల్డోజర్లు వచ్చినా పేద ప్రజల ఇండ్లకు కాపలాగా మేముంటామని భరోసా కల్పించారు. "లక్షా 50 వేల కోట్ల నిధులు రిజర్వ్ బ్యాంక్ ఇస్తుందా.. లేక ప్రభుత్వం ఎక్కడి నుంచి తెస్తుందో తెలియదు. కానీ, ఇండ్లు కూల్చకుండా ప్రాజెక్టు పూర్తిచేయాలి. నగరంలో సుమారు కోటిమంది ఉపయోగిస్తున్న వాటర్ నుంచి వస్తున్న డ్రైనేజీ మూసీలో కలుస్తున్నది.హైటెక్ సిటీ, బోరబండ, ముషీరాబాద్, సనత్ నగర్.. ఇలా అనేకప్రాంతాల్లో డ్రైనేజీ నీరు మూసీలోనే కలుస్తున్నది. ముందు డ్రైనేజీ నీరు మూసీలో కలవకుండా >>2



రోటిబండ తాండా ఇంటిముందు కూర్చున్న వృద్ధురాలు, బాలిక



తల్లిదండ్రి లేక దిక్కుతోచని దివ్యాంగురాలైన బాలిక



తాళం వేసిన ఇంటి ముందు కాపలాగా ఉన్న కుక్క

# మా ఊరు.. మా నేల ఎలా వదలగలం?

### పులిచర్లకుంట, రోటిబండ తాండా గిరిజనుల ఆవేదన

### లగచర్ల ఘటనతో నిర్మానుష్యంగా తాండాలు

### కొనసాగుతున్న పోలీసు పహారా

### బిక్కుబిక్కుమంటన్న వృద్ధులు, పిల్లలు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** స్వచ్ఛమైన గాలి.. గలగల పారే నీరు.. పచ్చని పంట పొలాలు.. పురుడు పోసిన నేలమ్మ, కష్టపడిన కట్టుకున్న గూడును ఎలా వదిలిపెట్టాలి. మాకు జీవించే హక్కు లేదా అంటూ వికారాబాద్ జిల్లా లగచర్ల పరిసర ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫార్మా కంపెనీలు కట్టాలంటే ఎమ్మెల్యేల >>2



తాండాలో గుమిగూడిన గిరిజన మహిళలు



## తెలంగాణలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు17:** తెలంగాణలోని వివిధ జిల్లాలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హైదరాబాద్ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో >>2



## విదేశ పర్యటన ముగించుకుని వచ్చిన స్పీకర్, మండలి చైర్మన్ గుత్తా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** తెలంగాణ శాసన సభా బృందం నాలుగు కామన్వెల్త్ దేశాలలో విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకుని హైదరాబాద్ తిరిగి చేరుకుంది. తెలం గాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, లెజిస్లేచర్ సెక్రెటరీ డా. వి.నరసింహా చార్యులు శనివారం అర్ధరాత్రి శం షాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్నారు. వారికి అధికా రులు, వ్యక్తిగత సిబ్బంది, అభిమానులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో నవంబర్ 3 వ తేదీ నుండి నవంబర్ 7 వరకు జరిగిన 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపి ఏ) కాన్ఫరెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాబృందం పాల్గొన్నది. అనంతరం నవంబర్ 8 నుండి 15 వరకు కామన్వెల్త్ దేశాలలో స్టడీ టూర్‌లో భాగంగా న్యూజిలాండ్, జపాన్, దక్షిణ కొరియా దేశాలలో పర్యటించింది.

## మామునూరు ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు నిధులు విడుదల హర్షణీయం

### మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త :** మామునూరు ఎయిర్‌పోర్టు ఏర్పాటు నిర్మాణానికి కు రూ.205 కోట్లను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆమెకు ఆదివారం ఒక ప్రకటనలో వరంగల్ ప్రజల దశాబ్దాల నాటి చిరకాల వాంఛ నెరవేరబోతుందన్నారు. వరంగల్ బిడ్డగా భావోద్వేగానికి గురవుతున్నానన్న మంత్రి కొండా మామునూరు ఎయిర్‌ఫోర్టును పట్టుబట్టి తెచ్చిన సీఎం రేవంత్‌కు ధన్యవాదాలు తెలిపారు.

అలాగే, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు వరద ముంపు నివారణ పనుల నిమిత్తం మరో రూ.160.92 కోట్లనును మంజూరు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిరాదరణకు గురైన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు భూ నిర్వాసతులకు 863 ఇండ్లను మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

## ఎపి, తెలంగాణకు మరిన్ని విమాన సర్వీస్‌లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** తెలుగు రాష్ట్రాల విమాన ప్రయాణీకులకు ఎయిరిండియా శుభవార్తను ప్రకటించింది. శీతాకాల సర్వీసుల్లో భాగంగా అదనపు సర్వీసులను ఎయిర్ ఇండియా ప్రకటించింది. హైదరాబాద్, విజయవాడ,విశాఖపట్నం నుంచి అదనపు సర్వీసులను ప్రకటించడంతో ఈ మూడు నగరాల నుంచి వారంలో నడిచే సర్వీసుల సంఖ్య 173 నుండి 250కి పెరిగాయి. కొత్తగా ప్రకటించిన సర్వీసుల్లో హైదరాబాద్ - గ్వాలియర్ డైరెక్ట్ సర్వీస్, విశాఖ పట్నం - విజయవాడ సర్వీస్ ఉన్నాయి. హైదరాబాద్ నుంచి బెంగళూరు, కోచికి సర్వీసుల సంఖ్య పెంచారు. అలాగే హైదరాబాద్ నుంచి సౌదీ అరేబియాలోని మూడు ప్రధాన విమానాశ్రయాలకు ఎయిరిండియా ఎక్స్ ప్రెస్ సర్వీసులు నడుపుతున్నట్లు కంపెనీ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ అంకుర్ గార్గ్ తెలిపారు. విజయవాడ నుంచి అంతర్జాతీయ గమ్యాలకు విమాన సర్వీసులు నడుపుతున్న ఏకైక సంస్థ ఎయిర్ ఇండియానే అని ఆయన చెప్పారు. సీజన్ మొత్తం మీద ఈ నగరాల నుంచి సర్వీసుల సంఖ్య 45 శాతం పెరిగినట్లు తెలిపారు.



## తెలంగాణ సచివాలయంలో బాహుబలి గేట్ల తొలగింపు

### ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాట్లు వేగవంతం

### నైరుతి, ఈశాన్య గేట్లను కలుపుతూ రోడ్లలో కీలక మార్పులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** సచివాలయం ప్రధాన గేట్లు, రోడ్లలో కీలక మార్పులు చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం తూర్పువైపు ఉన్న బాహుబలి గేటుగా పిలిచే ప్రధాన గేటును పూర్తిగా తొలగించారు. ఈశాన్యం వైపు మరొక గేటు నిర్మిస్తున్నారు. ఇందుకోసం ఇనుప గ్రిల్స్‌ను తీసేశారు. దాదాపు రూ.3కోట్ల వ్యయంతో ప్రభుత్వం మార్పులు చేస్తోంది. సచివాలయానికి ప్రస్తుతం నాలుగు వైపులా ప్రధానగేట్లు ఉన్నాయి. తూర్పు వైపు లుంబినీ పార్క్ ఎదురుగా ఉన్న బాహుబలి గేటు నుంచి మాజీ సీఎం కెసిఆర్ రాకపోకలు సాగించే వారు. ఆ గేటు నుంచి సచివాలయంలోపల ప్రధాన ద్వారం వరకు రాకపోకలు కొంతకాలంగా నిలిపివేశారు. ఆ మార్గంలోనే తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు చుట్టూ లాన్, ఫౌంటెయిన్లు ఏర్పాటు చేస్తున్నారు. నైరుతి,ఈశాన్య గేట్లను కలుపుతూ రోడ్డు నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ గేట్ల మార్పు విషయం చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా, తెలంగాణ తల్లి విగ్రహం దాదాపు 20 ఫీట్ల వరకు ఉండవచ్చునని, విగ్రహం కింద కూడా గద్దె 10 ఫీట్ల వరకు ఉండవచ్చునని తెలుస్తోంది.

### మహారాష్ట్ర మాజీమంత్రి సిద్దిఖీ హత్య కేసులో

## మరో నిందితుడి అరెస్టు

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్దిఖీ హత్య కేసులో ముంబాయి పోలీసులు మరో నిందితుడిని అరెస్టు చేశారు. ఈ కే సులో ఇప్పటికే 24 మంది నేరగాళ్లను అరెస్టు చేయగా తాజగా గుజరాత్‌కు చెందిన సల్మాన్ భాయ్ ఇక్బాల్ నోహ్రాను మహారాష్ట్రలోని అకోలాలో అరెస్టు చేసినట్లు ము ంబాయి పోలీసులు ఆదివారం మీడియాకు తెలిపారు. నోహ్రా గుజరాత్‌లోని ఆనంద్ జిల్లాకు చెందిన వాడని తేలింది. కాగా సిద్దిఖీని గత అక్టోబర్ నెల 12వ తేదీన ఆ యన కుమారుడు జీషాన్ సిద్దిఖీ కార్యాలయం ఎదుట దుండగులు కాల్చి చంపడం తెలిసిందే. ఈ ఘటనకు బిష్ణోయ్ గ్యాంగ్ కారణమని తేలడం విదితమే. తాజాగా అరెస్టయిన నోహ్రా ఈ ఏడాది మే నెలలో బ్యాంకు ఖాతా తెరిచి ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన ఇతర నిందితులు గుర్‌మైల్ సింగ్ రూపేష్ మోహోల్, హరీష్‌కుమార్, నరేష్‌కుమార్‌సింగ్‌లకు భారీగా డబ్బులు ఇచ్చినట్లు ముంబాయి పోలీసుల విచారణలో తేలింది. హత్య జరిగిన తరువాత మొదట గుర్‌మైల్ సింగ్‌తో పాటు ధర్మరాజ్ కశ్యప్‌లు పోలీసులకు పట్టుబడగా వీరిని విచారించగా ఇతర నిందితుల పేర్లు వెలుగుచూశాయి.

# సిల్ట్ చాంబర్లు తప్పనిసరి.. గడువు వచ్చే నెలాఖరు

### వాణిజ్య భవనాలతోపాటు నివాస సముదాయాలకు సైతం..

### బహుళ అంతస్తు భవనాల సివరేజిపై జలమండలి దృష్టి

### నిబంధనలు ఉల్లంఘించిన భవనాలకు నోటీసులు

### 90 రోజుల సివరేజీ స్పెషల్ డ్రైవ్‌లో జలమండలి సరికొత్త ప్రయోగం

**హైదరాబాద్, నవంబరు 17 ప్రభాతవార్త:** జలమండలి రహదారులపై ప్రవహించే మురుగునీటిపై దృష్టి సారించింది. హైదరాబాద్ మహా నగరంలో మురుగు నీరు డ్రైనేజీ పైప్‌లైన్ల ద్వారా కరగని వ్యర్థాలు లేకుండా సాఫీగా వెళ్లేందుకు జలమండలి తనవంతు ప్రయత్నా లను ప్రారంభించింది. బోర్డు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 90 రోజుల సివరేజీ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మ్యాన్ హోల్ టూ మ్యాన్‌హోల్ డీసిల్టింగ్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ల నుంచి బయటపడుతున్న కరగని వ్యర్థాలు మురుగు ప్రవా హానికి అడ్డుపడి అవి ఓవర్‌ఫ్లో అవుతున్నట్లు జలమండలి గుర్తించింది. మురుగునీటిలో కరగని వ్యర్థా లను ఎక్కడికక్కడే కట్టడి చేసేందుకు చర్యలకు ఉపక్రమి స్తోంది. ప్రధానంగా మురుగునీరు అధికంగా ఉత్పన్న మయ్యే హోటల్స్, రెస్టారెంట్స్, హాస్టల్స్, హాస్పిటల్స్, మాల్స్, బేకరీలు తదితర బహుళ అంతస్తుల భవనాలతో పాటు, బహుళ నివాస సముదాయాల సివరేజీ కనెక్షన్లపై దృష్టి సారించింది. బహుళ అంతస్తుల భవన సముదాయంలో ఉత్పన్నయ్యే మురుగు నీరంతా ముందుగా సిల్ట్ ఛాంబర్‌లో చేరుతుంది. అందులో ఏవైనా ఘనపదార్థాలుంటే.. అక్కడ వడబోతతో అవి అక్కడే నిలిచి కేవలం మురుగు నీరు మాత్రమే డ్రైనేజీ పైప్‌లైన్‌లోకి కలుస్తుంది. ఇలా అయితే డ్రైనేజీలో మురుగు ప్రవాహానికి ఎలాంటి ఆటంకం ఉండదని జలమండలి భావిస్తున్నది. ఇందుకోసం మురుగు అధికంగా ఉత్పన్న మయ్యే బహుళ అంతస్తులు, వాణిజ్య భవనాల సీవరేజ్ కనెక్షన్లకు సిల్ట్ ఛాంబర్లు తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది.

బహుళ అంతస్తు భవనాల వినియోగదారులు మురుగు కనెక్షన్లకు సిల్ట్ ఛాంబర్లు నిర్మించుకోకుంటే కఠినంగా వ్యవహరించాలని జలమండలి యోచిస్తున్నది. ప్రధానంగా వాణిజ్య, బహుళ అంతస్తుల భవన సముదాయాల సివరేజీ పైప్ లైన్లలోనే అధికంగా మురుగులో కరగని వ్యర్థాలైన ఆహార పదార్థాలు, ప్లాస్టిక్ బాటిళ్లు, కొబ్బరి బోండాలు, బట్టలు, నాప్‌కిన్స్, డైపర్స్, ఇతర ప్లాస్టిక్ ఉత్పత్తులు మ్యాన్ హోళ్లలో ఉండటం జలమండలి గుర్తించింది. దీన్ని తీవ్రంగా పరిగణించి అలాంటివి రాకుండా వాటిని సిల్ట్ ఛాంబర్లకే పరిమితం చేసి, మురుగు నీరు మాత్రమే పైప్‌లైన్‌లో కలిసే విధంగా చర్యలు తీసుకోవాలని భావిస్తోంది. అందులో భాగంగానే సిల్ట్ ఛాంబర్లు లేని కొన్ని భవనాలను గుర్తించి నోటీసులు జారీ చేసి తక్షణమే వాటిని నిర్మించుకోవాలని వినియోగదారులకు సూచించనుంది. ఇప్పటికే కొన్ని వాణిజ్య భవనాల్ని గుర్తించి నోటీసులు జారీ చేయగా మిగితా భవనాలకు సైతం నోటీసులు జారీ చేసే పనిలో జలమండలి ఉంది. ఈ యేడాది డిసెంబర్ చివరి నాటి వరకు సివరేజీ కనెక్షన్లకు సిల్ట్ చాంబర్లు నిర్మించుకునే విధంగా గడువు విధించాలని భావిస్తోంది. అప్పటి వరకు సిల్ట్ ఛాంబర్లు నిర్మించుకోకుంటే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోనుంది.

**సివరేజ్ పైపులైన్ల అప్‌గ్రేడ్**

గతంలో ఉన్న ఇళ్ల స్థానంలో కొత్తగా నిర్మించిన బహుళ అంతస్తుల సివ రేజ్ కనెక్షన్లకు అప్‌గ్రేడ్ తప్పని సరికానుంది. గతంలో ఇండిపెండెంట్‌గా ఉన్న ఇళ్ల స్థానంలో పెద్ద ఎత్తున బహుళ అంతస్తుల భవనాలు నిర్మించారు. కానీ, అందుకు అనుగణంగా సివరేజ్ పైపు లైన్లు మాత్రం అప్‌గ్రేడ్ చేయకుండా పాతవాటినే ఉపయోగిస్తున్నారు. దీంతో ఆ పైపు లైన్లపై ఒత్తిడిపెరిగి ఓవర్ ఫ్లో, సివరేజ్ చోకేజీ సమస్యలు తలెత్తుతు న్నాయి. ఈ సమస్యల్ని నివారించాలంటే పాత సివరేజ్ పైపు లైన్ల స్థానంలో తాజా పరిస్థితికి అనుగుణంగా పైపు సైజును అప్‌గ్రేడ్ చేసు కోవాలని వినియోగదారులకు జలమండలి సూచిస్తున్నది. ఇలాంటి వారిని గుర్తించి అప్ గ్రేడ్ చేసుకోవాలని నోటీసులు జారీ చేస్తోంది. అలాగే కాలనీల్లో సైతం సివరేజి ఔట్‌లెట్లు ఏర్పాటు చేసుకునే విధంగా వినియోగదారులను ప్రోత్సహించాలని జలమండలి నిర్ణయించింది. సాధారణంగా కాలనీలు, బస్తీల్లో ప్రతి ఇంటికి ఒక సీవరేజ్ కనెక్షన్ ఉంటుంది. అది జలమండలి సివరేజ్ లైనుకు అనుసంధానమై ఉంటుంది. ప్రతి ఇంట్లో మిగిలిపోయిన ఆహార పదార్థాలు తదితర ఘన పదార్థాలు సివరేజ్ లైన్‌లో కలిసి మురుగు సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని నివారించడానికి 4, ఆపైన కొన్ని ఇళ్లకు కలిపి ఒక కమ్యూనిటీ సిల్ట్ ఛాంబర్ నిర్మిస్తే.. ఘనపదార్థాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసే వీలుంటుంది. దీని వల్ల మురుగు సమస్యలు రాకుండా ఉం టాయి. అలాగే దీని వల్ల సివరేజ్ లైన్ల నిర్వహణ సులభతరం అవుతుందని జలమండలి యోచిస్తోంది.

# మణిపూర్ సంక్షోభంపై అమిత్‌షా అత్యవసర సమీక్ష

### మంత్రుల నివాసాలపై పెరుగుతున్న దాడులు

**ఇంఫాల్, నవంబరు 17:** మణిపూర్‌లో సంక్షోభం తీవ్రమవుతున్న నేపథ్యంలో హోంమంత్రి అమిత్ షా ఆదివారం ఢిల్లీలో సీనియర్ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మిలిటెంట్లు కిడ్నాప్ చేసినట్లు భావిస్తున్న ఆరుగురు మృత దేహాలను వెలికితీయడం వంటి సంఘటనల నేపథ్యంలో అటు మంత్రులు, ముఖ్యమంత్రి నివాసానికి సైతం నిరసనకారులు దండెత్తుతుం డటంతో జిరిబామ్ జిల్లా ఇతర కొన్ని ఆరు పోలీస్‌స్టేషన్లపరిధిలో మళ్లీ సాయుధదళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని అమలు చేస్తున్నట్లు ప్రకటిం చింది. మణిపూర్‌పరిస్థితులపై అత్యవసరంగా సమీ క్షించడం కోసం మహారాష్ట్రలో తన ఎన్నికల ర్యాలీలను రద్దు చేసుకుని తిరిగి వచ్చిన వెంటనేఅమిత్ షా ఈ సమావేశం నిర్వహించారు. మరోసారి రేపు హోం మంత్రిత్వ శాఖలోని సీనియర్ అధికారులతో మరో సమావేశం జరగనుంది. మణిపూర్‌లో 18 నెలలకు పైగా హిందూ మెజారిటీ మైయిటీ, ప్రధానంగా క్రిస్టియన్ కుకీ కమ్యూనిటీ మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి, రాష్ట్రాన్నివిభిన్న తెగలుగా విభజించి ఒకరిపై ఒకరు దాడులు చేసుకుం టున్నారు. విభజించాయి. కిడ్నాప్ అయిన వారి మృతదేహాల్లో మూడు శుక్రవారం జిరిబామ్‌లోని నది నుండి బయటకు తీయబడ్డాయి, మరో మూడు శనివారం గుర్తించారు. కుకీ తిరుగు బాటుదారులు, మణిపూర్ పోలీసుల మధ్య జరిగిన తుపాకీ కాల్పుల తర్వాత జిరిబామ్ జిల్లాలో కనిపించకుండా పోయిన మైయిటీ కమ్యూనిటీకి చెందిన వారిని అనుమా నిస్తున్నారు. రాష్ట్ర మంత్రుల ఇళ్లపై దాడి చేయ డానికి ఆగ్రహించిన గుంపులను రెచ్చగొట్టింది. శనివారం రాజధాని ఇంఫాల్‌లో కూడా నిరసనకారులు టైర్లను తగులబెట్టి రోడ్లను దిగ్బంధించారు. రాష్ట్ర ప్రభుత్వం అదుపు తప్పుతున్న శాంతిభద్రతల పరిస్థితి'ని గాడినపెట్టేందుకు నగరంలో కొంత భాగం కర్ఫ్యూ విధించింది. అశాంతిని అదుపు లోకి తీసుకురావడానికి మణిపూర్‌లోని అన్ని ఇంటర్నెట్ మరియు మొబైల్ డేటా సేవలను రెండు రోజుల పాటు మూసివేయాలని రాష్ట్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశించింది. "సామాజిక వ్యతిరేక అంశాలు ప్రజల అభిరుచులను రెచ్చగొట్టే చిత్రాలు, ద్వేషపూరిత ప్రసంగాలు, ద్వేషపూరిత వీడియో సందేశాల ప్రసారం కోసం సోషల్



మీడియాను విస్తృతంగా ఉపయోగిం చుకోవచ్చు, ఇది శాంతిభద్రతల పరిస్థితిపై తీవ్రమైన పరి ణామాలను కలిగిస్తుంది' అని నోటీసులో పేర్కొం ది. ప్రభుత్వ లెక్కల ప్రకారం, గత ఏడాది మణి పూర్‌లో హింస చెలరేగడంతో దాదాపు 60,000 మంది ప్రజలు తమ ఇళ్లను విడిచిపెట్టిన సమ యంలో ఇంటర్నెట్ సేవలు నెలల తరబడి నిలిపి వేయబడ్డాయి. హింసాత్మ కమైన జిరిబామ్‌తో సహా మణిపూర్‌లోని ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో సాయుధ దళాల (ప్రత్యేక అధికారాలు) చట్టాన్ని కేంద్రం మళ్లీ అమలు చేసింది. ఇప్పటికీ వేలాది మంది రాష్ట్ర నివాసి తులు అత్యవసర ఆశ్రయాల్లో నివసిస్తున్నారు, కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఇప్పటికీ ఇంటికి తిరిగి రాలేరు.

# బంజారాహిల్స్‌లో బిల్డర్ ఇంటిముందు బాధితుల ఆందోళన

### రూ. 70 కోట్ల వరకు వసూలుచేసి మోసగించాడని

### వందలాది మంది ప్లకార్డులతో బైఠాయింపు.. ధర్నా

**హైదరాబాద్ (పంజగుట్ట), నవంబరు 17, ప్రభాతవార్త:** కోట్లాది రూపాయలు మోసం చేశారం టూ బాధితులు ఆదివారం బిల్డర్ ఇంటిముందు ఆందోళనకు దిగారు.బంజారాహిల్స్ రోడ్డునంబర్ 12, ఎమ్మెల్యే కాలనీ హుడా హైట్స్‌లోని భారతి బిల్డర్స్ ఫైనాన్సియర్స్ ఇంటిముందు బాధితులు అంతా బైఠాయించి ధర్నా చేశారు. కొంపల్లిలోని సిసీప్లానెట్ పక్కన ఆరున్నర ఎకరాల్లో 650 ప్లాట్లు నిర్మిస్తున్నామంటూ 2020 అక్టోబర్‌లో ప్రీలాంచింగ్ ముసుగులో 450 మంది బాధితుల నుంచి దాదాపుగా 70 కోట్ల వరకు వసూలు చేశా రని బాధితులు ఆరోపించారు. నిర్వాహకులు పునీల్ కుమార్ ఆహుజ, ఆయన తనయుడు అశీష్ కుమార్ ఆహుజలు బిల్డర్‌తో కుమ్మక్కై 200 కోట్ల రూపాయలు భూమిని కొట్టేద్దామని ప్లాన్ చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలంటూ బ్యానర్లు, ప్లేకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.ప్రీలాంచ్ పేరుతో భారత బిల్డర్స్ మోసాన్ని వారు ఎండగట్టారు. ఈ సందర్భంగా బాధితులు పలువురు మాట్లాడుతూ తమకు న్యాయంగా భూమినైనా కేటాయించాలని, లేఉండా కట్టిన డబ్బుకు వడ్డీతో సహా చెలిన్లంచాలని వారు డిమాండ్ చేశారు. వారు ఇచ్చిన ఆకర్షణీయమైన ప్రకటన చూసి తామంతా దాదాపు 450 మంది పదిలక్షల చొప్పున చెల్లించడం జరిగిందన్నారు. 70 కోట్ల వరకు చెలిన్లంచిన తమకు ల్యాండ్ రిజిస్ట్రేషన్ అయ్యిందని, కస్టమర్‌లకు ఎంవోయూలు కూడా ఇచ్చారన్నారు. భారతి బిల్డర్స్ సంస్థకు చెందిన పొన్నారి మార్కెంటింగ్ వ్యవహారాలు నడిపారని వారు తెలిపారు. అయితే శివరామక్రిష్ణ, నాగరాజు అనే వారు స్థలాన్ని ఎమ్మెల్యే కాలనీకి చెందిన ఫైనాన్సియర్ సునీల్‌కుమార్ వద్ద ఏడాదికి 48 శాతం వడ్డీతో 38 కోట్లు అప్పుగా తీసుకుని తనఖా పెట్టారన్నారు. వడ్డీరూపంలో నెలకు 2 కోట్లు చెల్లిస్తూ వచ్చారన్నారు. వడ్డీలు కట్టడం ఆపేశాక ఈ స్థలాన్ని సునీల్‌కుమార్ తన పేరుపై సేల్‌డీడ్ చేయించుకున్నారని వారు ఆరోపించారు. సునీల్ కుమార్ భారతీ బిల్డర్స్ పేరుతో మరో సంస్థను ఏర్పాటు చేసి ఇక్కడ ఇళ్ళు నిర్మించేందుకు ఒప్పందం కుదుర్చుకుని 6 కోట్ల రూపాయలు హెచ్ఎండీఏకు ఫీజు కూడా చెల్లించాడన్నారు. ఈ మోసాన్ని గ్రహించిన బాధితులు ప్రాజెక్ట్ ముందుకు సాగక పోవడంతో గత ఏప్రిల్‌లోసీసీఎస్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలి పారు. పోలీసులు విచారణచేసి వారిపై కేసులు కూడా నమోదు చేయ డం జరిగిందన్నారు. ఇంత జరుగుతున్నా తమకు న్యాయం చేయకపోగా ఆరున్నర ఎకరాల స్థలాన్ని కబ్జా చేసేందుకు సునీల్‌కుమార్ తాళం వేసు కుని సేల్‌కమ్ ఏజీపీ కూడా రాయించుకున్నాడని బాధితులు ఆరో పించారు. దీంతో ఆయన ఇంటిముందు ధర్నాకు దిగినట్లు బాధితులు తెలిపారు.

# వైసిపిపై కూటమి ప్రభుత్వం తప్పడు ఆరోపణలు

### అప్పల విషయంలో బాగా నటిస్తుంది: మాజీమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** ఉద్యోగుల సొమ్ము ఇతర అవస రాలకు వినియోగించారని కూటమి ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తోందని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. అప్పుల లెక్క విషయంలో గత ప్రభుత్వంపై టీడీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై ఆయన హైదరాబాద్ సోమజిగూడా ప్రెస్‌క్లబ్‌లో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుగ్గన టీడీపీ హయాంలో పబ్లిక్ అకౌంట్లోని రూ.57,378 కోట్లు ఇతర పర్పస్లకు వాడారని, వైఎస్‌ఆర్సిపీ హయాంలో ప్రభుత్వ అవసరాలకు వినియోగించిన పబ్లిక్ అకౌంట్ నిధులు రూ.655 కోట్లు మాత్రమేనని బుగ్గన వెల్లడించారు. గ్యారెంటీలు, కార్పొరేషన్ అప్పుల విషయంలోనూ టీడీపీ దుష్ప్ర చారమే చేస్తోందని బుగ్గన మండిపడ్డారు. టీడీపీహయాంలో ఏటా అప్పుల వృద్ధిరేటు 22.63 ఉందని, అదే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏటా అప్పుల వృద్ధిరేటు 13.57 మాత్రమేనని స్పష్టం చేశారు.వైయస్ జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలన్నీ డీబీటీ ద్వారానే ఇచ్చామని తెలిపారు.ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందో అకౌంట్లో ఉందని, ఎవరికి ఇచ్చామో బ్యాంక్ రికార్డ్స్ ఉందన్నారు. ఇక ఇందులో స్కామ్ అవకాశమే లేదన్నారు. అప్పుల లెక్కల విషయంలో కూటమి ప్రభుత్వం బాగా నటిస్తోందని రాజేంద్రనాథ్‌రెడ్డి విమర్శించారు. బ్యాంక్ అప్పు, ప్రభు త్వం ఇవ్వాల్సింది రెండు అప్పులు డబుల్ ఎంట్రీ చేసి లెక్కలు ఎక్కువ చెబుతున్నారని మండిపడ్డారు. రిజర్వ్ బ్యాంకునుండి తీసుకున్న ఓపెన్ మార్కెట్ బారోయింగ్లో కూడా ప్రభుత్వం కంటే తక్కువ వడ్డీకే రుణాలు తెచ్చామని బుగ్గన పేర్కొన్నారు.

# కల్తీ అల్లం పేస్ట్‌ను తయారుచేస్తున్న 8 మంది అరెస్టు

### రూ.4.50 లక్షల విలువైన సామాగ్రి స్వాధీనం



బోయిన్‌పల్లిలో కల్తీ అల్లం పేస్ట్‌ను తయారుచేస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (కంటోన్మెంట్), నవంబరు 17, ప్రభాతవార్త:** గుట్టుచప్పు డు కాకుండా కల్తీ అల్లం పేస్ట్‌ను తయారు చేస్తున్న ఓ ఇంటిపై ఉత్తర మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 4 లక్షల విలువ చేసే కల్తీ అల్లం పేస్ట్‌ను స్వాధీనం చేసుకొని 8 మందిని అదుపులోకి తీసుకున్న సంఘటన బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఓల్డ్ బోయిన్ పల్లిలో మహ్మద్ సమీర్ అన్సారీ (33), మహ్మద్ ముక్తర్ (27) అనే ఇద్దరు వ్యక్తులు ఓల్డ్ బోయిన్ పల్లిలోని ఎంఎం. ఆర్. గార్డెన్ సమీపంలోని రాజరాజేశ్వర నగర్‌లోని ఓ ఇంటిని అద్దెకు తీసుకొని రంజిత్ కుమార్, మోను, బీర్వాల్ సాహు, ఇనాయిత్, మహేశ్ కుమార్‌లతో కలిసి సోని గోల్డ్ అల్లం, వెల్లుల్లి పేస్ట్ కంపెనీ పేరిట కల్తీ పేస్ట్‌తో వ్యాపారం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతూ అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారన్న విషయాన్ని తెలుసుకున్న ఉత్తర మండలం పోలీసులు ఆదివారం ఆ ఇంటిపై దాడులు నిర్వహించగా 1500 కిలోల వెల్లుల్లీ, 55 కిలోల సిట్రిక్ యాసిడ్, 12 బస్తాలు పాడైన వెల్లుల్లి, రసాయన పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకొని 4.50 లక్షల విలువ చేసే వస్తువులను, కల్తీ అల్లం పేస్ట్‌ను తయారు చేసే 8 మంది నిందితులను అదుపులోకి తీసుకొని బోయిన్‌పల్లి పోలీసులకు అప్పగించారు. ఈ కేసును టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కె.సైదులు, బోయిన్ పల్లి ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మి నారాయణ రెడ్డి, ఎస్.ఐ.లు శ్రీనివాస్‌లు, జ్ఞానదీప్, రాఘవేందర్ రెడ్డిలు దర్యాప్తు చేస్తున్నారు.

# సినీనటి కస్తూరికి రిమాండు

### పుళల్ సెంట్రల్ జైలుకు తరలింపు

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో అరెస్టయిన సినీనటి కస్తూరికి చైన్నై ఎగ్మోర్ మెట్రోపాలిటన్ ఆదివారం 12 రోజుల రిమాండు విధించింది. దీంతో ఆమెను చైన్నై క్రైం బ్రాంచ్ పోలీసులు పుళల్ సెంట్రల్ జైలుకు తరలించారు. కోర్టు తనకు రిమాండు విధించిన తరువాత బయటకు వచ్చిన కస్తూరి అక్కడ వున్న మీడియాతో మాట్లాడుతూ అధికార దుర్వినియోగానికి ముగింపు పల కండి, న్యాయాన్ని గెలిపించండి.. అంటూ వ్యాఖ్యానించింది. ఈ నెల మూడవ తేదీన కస్తూరి చైన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన సందర్భంలో తమిళనాడులోని తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యలు చేయ డం తెలిసిందే. దీనిపై అటు తమిళనాడు, ఇటు తెలుగు రాష్ట్రాల్లో దుమారం రేగడం విదితమే. దీని తరువాత అనేక ప్రాంతాల్లో కస్తూ రిపై కేసులు నమోదవగా ఈ కేసులకు భయపడిన ఆమె అజ్ఞాతంలో వెళ్లి మధురై కోర్టును ఆశ్రయించి తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరింది. దీనికి న్యాయస్థానం తిరస్కరించడంతో కస్తూరి చెన్నై నుంచి హైదరాబాద్‌కు మకాం మార్చి గచ్చి బౌలిలోని పుప్పాల్‌గూడలో గల తన స్నేహితుల ఇంట్లో రహస్యంగా వుండసాగింది. అయితే దీనిపై సమాచారం అందుకున్న చెన్నై క్రైంబ్రాంచ్ పోలీసులు శనివారం సాయం త్రం అరెస్టుచేసి వెంటనే చెన్నై తరలించారు.

# తెలుగు అమ్మాయి శ్రియాకు టీన్‌గ్లోబల్ ఆసియా టైటిల్



అమెరికాలో టీన్‌గ్లోబల్ ఆసియా టైటిల్‌తో శ్రియా

**హైదరాబాద్ (రవీంద్ర భారతి), నవంబరు 17, ప్రభాతవార్త :** 14 యేళ్ల ప్రతిభా వంతురాలు, ప్రము ఖభరత నాట్య నృత్యకారిణి తెలుగు అమ్మాయి శ్రియా గడ్డమ్ అమె రికాకు చెందిన అత్యంత ప్రతిష్టాత్మకమైన టీన్ గ్లోబల్ ఆసి యా టైటిల్‌ను కైవ సం చేసుకుంది. కాస్మిక్ డ్యాన్స్ అకాడమీ స్థాపించిన శ్రియా అమెరికాలో 30మంది పిల్లలకు బాలీవుడ్ డ్యాన్స్ నేర్పిస్తుంది. మెంకాహోస్ట్‌లో గ్లోబల్ ఆసియా పోటీలలో పాల్గొన్న ఆమె ఎంతోమందితో పోటీపడి టీన్ గ్లోబల్ ఆసియా 2024-25 టైటిల్‌ను సొంతం చేసుకోవడం విశేషం. అమెరికాలోని న్యూజెర్సీలో నిర్వహించిన టీన్ ఇండియా పోటీ ప్రదర్శనలో శ్రియ అబ్బురపరిచింది. శ్రియా వాషింగ్టన్ స్టేట్ నుండి రెండు ఇంటర్నేషనల్ టైటిల్స్‌తోపాటు నేషనల్ టైటిల్ గెలుచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపింది.

## కెటిఆర్‌కు టైకాన్ కేరళ2024 సమ్మిట్ ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావును టైకాన్ కేరళ2024 సమ్మిట్ ఆహ్వానించింది. డిసెంబర్ 4, 5 తేదీల్లో కోచీలోని గ్రాండ్ హయత్ హోటల్ వేదికగా 13వ ది ఇండస్ ఎంటర్‌ప్రెన్యూర్స్ కాన్ఫ రెన్స్ సమ్మిట్ జరుగనున్నది. ఈ సమ్మిట్‌కు వివిధ రంగాలకు చెందిన కంపెనీల సీఈ వోలు, స్టార్టప్స్ వ్యవస్థాపకులు, పరిశ్రమల నిపుణులు వెయ్యి మందికిపైగా హాజరవనున్నారు. కమిషన్ 2030 ట్రాన్స్‌ఫార్మింగ్ కేరళ థీమ్‌తో సమ్మిట్ జరుగనున్నది. డిసెంబర్ 5న సాయంత్రం జరిగే సమ్మిట్ ముగింపు వేడుకలకు హాజరుకావాలని జాకబ్ జోయ్, టైకాన్ చైర్మన్ వివేక్ కృష్ణగోవింద్ కేటీఆర్‌కు ఆహ్వానం పలికారు.


## బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా, M/s సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్, M/s సంఘీ లెదర్స్ ప్రైవేట్ లిమిటెడ్, M/s సంఘీ జిప్ ఫాస్నెనర్స్ ప్రైవేట్ లిమిటెడ్, M/s సంఘీ టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, M/s సంఘీ ప్లాంటేషన్స్ లిమిటెడ్, M/s సంఘీ స్పిన్నర్స్ ఇండియా లిమిటెడ్ & M/s సంఘీ పాలీ జిప్స్ ప్రైవేట్ లిమిటెడ్, వారు షెడ్యూల్‌లో పేర్కొనబడిన భూములు, మొత్తం ఎక.652-22 గుంటలు విస్తీర్ణం మా క్లైంట్ M/s సంఘీ సెజ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట దాని డైరెక్టర్‌చే ప్రాతినిధ్యం కలిగినది మరియు డాక్యుమెంట్ సం.7496/2007, తేది: 04.06.2007 కలిగిన విక్రయం యొక్క సమోదిత ఒప్పందం ప్రకారం మా క్లైంట్‌కు అమ్మివేయటానికి ఒప్పందంలోకి ప్రవేశించారు. మరియు మా క్లైంట్‌ను దాని వాస్తవంగాను భౌతికంగాను మరియు ఖాళీగా స్వాధీనం చేసుకోవటానికి విక్రయంతో సహా సదరు భూములతో వ్యవహరించటానికి అన్ని హక్కులు సంక్రమింపచేసారు. సదరు 7 కంపెనీలు మా క్లైంట్ పేరిట ఉన్న సజీవమైన విక్రయ ఒప్పందాన్ని అణచివేస్తూ, ఆ షెడ్యూల్ పేర్కొనబడిన భూములను మా క్లైంట్‌కు నష్టం కలిగించటానికి అమ్మకం, అభివృద్ధి మరియు గనుల తవ్వకం వగైరాలను ఆఫర్ చేస్తున్నారు. సదరు నిజాలు దృష్టిలో పెట్టుకొని సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆ షెడ్యూల్ పేర్కొన్న ఆస్తి సంబంధితమైన సదరు 7 కంపెనీలతో ఎటువంటి లావాదేవీలలోకి ప్రవేశించవద్దని మరియు సంప్రదింపులు చేయవద్దని హెచ్చరించటమైనది. ఈ బహిరంగ ప్రకటన ప్రకటించినప్పటికీ ఎవరైనా వ్యక్తి సదరు కంపెనీలతో ఆ షెడ్యూల్‌లో పేర్కొనబడిన ఆస్తి విషయమై లావాదేవీలు జరిపినట్లయితే, వారు స్వంత రిస్క్ మరియు ధరలకు వారే బాధ్యత వహించే విధంగా చేస్తున్నారని హెచ్చరించడమైనది.

షెడ్యూల్ ఆస్తి

M/s సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌చే అమ్మివేయడానికి అంగీకరింపబడిన భూములు: రంగా రెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, కోహెడ గ్రామం వద్ద ఉన్న సర్వే నెంలు.661 & 571చే కవర్ అయివున్న ఎక. 26.32 గుంటలు కొలతల భూమి.

M/s సంఘీ లెదర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌చే అమ్మివేయడానికి అంగీకరించబడిన భూములు: రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, కోహెడ గ్రామం వద్ద ఉన్న సర్వే నం.లు.385, 397 & 402 కవర్ అయివున్న ఎక.31.35 గుంటలు కొలతల భూమి.

M/s సంఘీ జిప్ ఫాస్టెనర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌చే అమ్మివేయడానికి అంగీకరించబడిన భూములు: రంగా రెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, కోహెడ గ్రామం వద్ద ఉన్న సర్వే నం.లు510, 508, 422 & 440చే కవర్ అయివున్న ఎక.28.27 గుంటలు కొలతల భూమి.

M/s సంఘీ టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌చే అమ్మివేయడానికి అంగీకరించబడిన భూములు: రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, కోహెడ గ్రామం వద్ద ఉన్న సర్వే నం.లు 397, 417, 380, 381, 382, 384, 386, 367, 389, 390, 391, 393, 394, 395, 396, 398, 399, 401, 403, 404, 407 & 416చే కవర్ అయివున్న ఎక.71.02 గుంటల కొలతల భూమి.

M/s సంఘీ ప్లాంటేషన్స్ లిమిటెడ్‌చే అమ్మివేయడానికి అంగీకరించబడిన భూములు: రంగా రెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, కోహెడ గ్రామం వద్ద ఉన్న సర్వే నంలు.22, 416, 428 & 430చే కవర్ అయివున్న ఎక.33.33 గుంటల కొలతల భూమి.

M/s సంఘీ స్పిన్నర్స్ ఇండియా లిమిటెడ్‌చే అమ్మివేయడానికి అంగీకరించబడిన భూములు: రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, కోహెడ గ్రామం వద్ద ఉన్న సర్వే నం.లు.357, 362, 423, 425, 426, 514, 515, 523, 524, 525, 533, 534, 535, 536, 538, 539, 540, 541, 542, 544, 577, 578, 579, 580, 581, 598/LU, 610, 577, 578, 579, 580, 581, 422, 430, 517, 519, 556, 575, 576, 432, 22, 375/EE, 409/E, 411/E, 412/EE, 537 & 439చే కవర్ అయిన ఎక.457.17 గుంటల కొలతల భూమి.

M/s సంఘీ పాలీ జిప్స్ ప్రైవేట్ లిమిటెడ్‌చే అమ్మివేయడానికి అంగీకరించబడిన భూములు: రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, కోహెడ గ్రామం వద్ద ఉన్న సర్వే నం.498చే కవర్ అయిన ఎక.2.36 గుంటల కొలతల భూమి.

సం/- T. రాధాకిషన్ రావు
న్యాయవాది
TS/2772/1994
ప్లాట్ నెం.26, H.No.2-3-930, రోడ్ నెం.2, అరుణోదయ కాలనీ,
నాగోల్, హైదరాబాద్-500 068, ఫోన్: 986659901

